క్లుప్తంగా

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపిక



మాక్లూర్: రాష్ట్రస్థాయి యోగా పోటీలకు మండలంలోని మదన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన విశాల్, శరణ్య, అక్షరలు ఎంపికైనట్టు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు జి ఇందిర వెల్లడించారు. ఈ నెల 5, 6, 7 తేదీలలో నిర్మల్ జిల్లాలో జరగే రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో పాల్గొంటారన్నారు. ఇటీవల నిజామాబాద్‌లో జరిగిన జిల్లా స్థాయి యోగాపోటీలలో మదన్‌పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభచాటారని పేర్కొన్నారు. గురువారం పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు గడ్డం నగేష్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర స్థాయి యోగసనాలకు ఎంపికైన విద్యార్థులతో పాటు యోగాసనాల్లో పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

ఇస్సాపల్లిలో న్యాయ విజ్ఞాన సదస్సు



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి గ్రామంలో గురువారం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, న్యాయమూర్తి ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ పరిష్కారం చేసుకోదగ్గ సమస్యలను న్యాయ సేవాధికార సంస్థకు దరఖాస్తు చేసుకుంటే పరిష్కరానికి తోడ్పతామన్నారు. అలాగే గ్రామాల్లో వీడీసీల నుంచి సమస్యలు ఎదురైతే తమకు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. దీంతో పాటు భూవివాదాలపై ప్రైవేటు న్యాయవాదుల ద్వారా ప్రైవేటుగా దరఖాస్తు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ




కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండలం కోనసముందర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఏఎంసీ చైర్మన్ పి. నర్సయ్య గురువారం భూమిపూజ చేశారు. ఐదుగురికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. నాయకులు రవి, అంజమ్మ, శ్రీనివాస్, బుచ్చిమల్లయ్య పాల్గొన్నారు.

బాధితులను తక్షణమే ఆదుకోవాలి



బోధన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే వరద బాధితులను ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బుర్రి ప్రసాద్ కోరారు. గురువారం పట్టణ కేంద్రంలోని తాలూకా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో నిర్వహించిన పార్టీ ఏరియా కమిటీ సభ్యుల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎకరానికి రూ.25 వేల చొప్పున రూ.50 వేల నష్ట పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలన్నారు.ఇళ్లు కూలిపోయిన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగపరంగా అమలు చేసి రిజర్వేషన్లు కల్పించాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారమే అజెండాగా వామపక్ష పార్టీలను కలుపుకుని పోరాటాలు నిర్వహిస్తామన్నారు.పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు, ఏరియా ప్రతినిధులు యేశాల గంగాధర్, శంకర్ గౌడ్, కుమార స్వామి పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల పంపిణీ



బోధన్‌రూరల్: మండలంలోని హంగర్గ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముంపు ప్రాంత బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు టీపీసీసీ డెలిగేట్, మాజీ ఎంపీపీ గంగాశంకర్ బాధిత కుటుంబాలకు బియ్యం, పప్పులు, ఇతర వంట సామగ్రి అందజేశారు. కొడాలి కిషోర్, చక్రవర్తి, సురేష్, రాజు, నాయకులు నాగేశ్వర్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ చెంతకు గణపయ్య

రెంజల్/బాల్కొండ/వేల్పూర్/కమ్మర్‌పల్లి/ఆర్మూర్‌టౌన్/బాల్కొండ/రుద్రూర్/నందిపేట/బోధన్ రూరల్ : గణపయ్యను భక్తులు గంగమ్మ ఒడికి చేర్చారు. తొమ్మిదిరోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన భక్తులు గురువారం గణనాథులను నిమజ్జనం చేశారు.జిల్లాలోనే సమస్యాత్మక గ్రామమైన రెంజల్ మండలం నీలాతో పాటు దూపల్లి, దండిగుట్ట, కందకుర్తి, బాగేపల్లి, సాటాపూర్, బోర్గాం తదితర గ్రామాల్లో శోభాయాత్ర నిర్వహించారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్, బాన్సువాడ నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో గణనాథులకు ఘనంగా వీడ్కోలు పలికారు. యువత పాటలు, వాయిద్యాలు, నృత్యాలతో ఊరేగింపుగా వెళ్లి స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు.



రుద్రూర్ మండలం చిక్కడపల్లి చెరువులో వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న భక్తులు



దండిగుట్టలో శోభాయాత్రలో గ్రామస్తులు



రెంజర్లలో వలగొడుగుతో తరలిస్తున్న గంగపుత్రులు



నందిపేట మండలం వెల్మల్‌లో..



పడగల్‌లో తరలుతున్న వినాయకుడు



ఆర్మూర్‌లో ట్రాలీలో తీసుకువెళ్తున్న నిర్వాహకులు



తెప్పపై తీసుకువెళ్తున్న గజ ఈతగాడు



ముప్కాల్‌లో తరలిస్తున్న టీచర్లు



ఆర్మూర్ గూండ్లచెరువు వద్ద నిమజ్జనం చేస్తున్న భక్తులు



బషీరాబాద్‌లో మంగళహారతులతో..



రాకాసీపేట్‌లో..

రేపటి నుంచి గణేశ్ శోభాయాత్ర

- ఆర్మూర్‌లో నిమజ్జనానికి సర్వం సిద్ధం

ఆర్మూర్‌టౌన్: వినాయక నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా శనివారం నిర్వహించే శోభాయాత్రకు ఆర్మూర్ మున్సిపల్, రెవెన్యూ, పోలీస్‌శాఖ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. గూండ్ల చెరువు వద్ద నిమజ్జనానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని విధాలు చర్యలు చేపట్టారు.. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో నాలుగుచోట్ల నిమజ్జన ప్రదేశాల్లో సుమారు 400 పైన వినాయక విగ్రహాలు నిమజ్జనానికి రానున్నాయి. నిరంతరం పోలీసుల వినాయక శోభయాత్ర పర్యవేక్షణలో సాగనుంది. ఒక ఏసీపీ, ఇద్దరు సీఐలు, ఇద్దరు ఎస్సైలు, 30 మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా విగ్రహాలు నిమజ్జనం పూర్తి అయ్యేవరకు అధికారులందరూ అందుబాటులో ఉండనున్నారు.



వినాయకులను నిమజ్జనం చేసే గూండ్ల చెరువు వద్ద జేసీబీతో చదును చేయిస్తున్న అధికారులు

ఆర్మూర్, పెర్కిట్, కోటార్మూర్, మామిడిపల్లి చెరువులలో నిమజ్జనం కోసం సుమారు రూ.40లక్షలతో చెరువుల వద్ద భారీ విగ్రహాలను వాహనాలపై నుంచి నిమజ్జనం చేసేందుకు అవసరమైన ఐదు భారీ క్రేను ఏర్పాటు చేశారు. నిమజ్జనం దారి వెంట వీధి దీపాలను ఏర్పాటు చేశారు.అలాగే 35మంది గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. భారీ విగ్రహాలకు శోభాయత్ర నేపథ్యంలో విద్యుత్ తీగలను అధికారులు సరిచేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీస్, విద్యుత్, మత్స్యశాఖ, మున్సిపల్‌శాఖ అధికారులు సమన్వయంతో నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

బోధన్ పట్టణంలో..

బోధన్‌టౌన్(బోధన్): బోధన్‌లోని శక్కర్‌నగర్, రాకాసీపేట్, హనుమాన్ టేకిడీ ప్రాంతాల్లోని గురువారం జరిగే వినాయకుడి నిమజ్జనానికి పోలీసులు భారీబందో బస్తు ఏర్పాటు చేసినట్లు పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. ఏసీపీ శ్రీనివాస్ పర్యవేక్షణలో పట్టణంలోని మూడు ప్రాంతాల్లో సాగే శోభాయాత్రకు ఇద్దరు సీఐలు, ఐదుగురు ఎస్ఐలు, 100 పోలీసు సిబ్బంది ఉన్నారన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



బాల్కొండ వెంకటేశ్వర స్కూల్‌లో గురుభ్యోనమః ఆకారంలో కూర్చున్న విద్యార్థులు



బాల్కొండ మదర్ థెరిసా పాఠశాలలో హ్యాపీ టీచర్స్‌డే ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

రెంజల్/బాల్కొండ/ఆర్మూర్‌టౌన్/పెర్కిట్/కమ్మర్‌పల్లి: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని పలు పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. బాల్కొండలో వెంకటేశ్వర, మదర్ థెరిసా పాఠశాలల విద్యార్థులు గురువులపై గౌరవాన్ని చాటే ఆకారంలో ప్రదర్శనలు చేశారు. ఈసందర్భంగా విద్యార్థులు, తోటి ఉపాధ్యాయులు ఉపాధ్యాయులను సన్మానించారు. పలు పాఠశాల హెచ్‌ఎంలు, ప్రిన్సిపాల్లు మాట్లాడుతూ సెప్టెంబర్ 5న సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులకు గురువులే మంచి జ్ఞానాన్ని, భవిష్యత్తు మార్గం చూపిస్తారన్నారు. పాఠశాల కరస్పాండెంట్లు, టీచర్లు ఉన్నారు.



కోనాపూర్ స్కూల్‌లో విద్యార్థులతో టీచర్లు

స్వయం పరిపాలన దినోత్సవం



మోతె విజ్ఞాన్ స్కూల్‌లో..

కమ్మర్‌పల్లి/పెర్కిట్/వేల్పూర్ : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పలు పాఠశాలలల్లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కమ్మర్‌పల్లి మండలం కోనాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో, వేల్పూర్ మండలం మోతె విజ్ఞాన్‌స్కూలులో, ఆర్మూర్ మండలంతో పాటు పట్టణంలో పలు పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు.ఉత్తమ బోధకులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.



ఆర్మూర్‌లోని మాధవి విద్యాలయంలో..

అవయవదానంపై చైతన్యం రావాలి

బోధన్: అవయవదానంపై ప్రజల్లో మరింత చైతన్యం రావాల్సిన అవసరం ఉందని తెలంగాణ శరీర అవయవ దాతల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కాట్రగడ్డ భారతి అన్నారు. పట్టణంలోని చెక్కిక్యాంప్ ప్రాంతానికి చెందిన రైతు ఆలూరి సుబ్బారావు ఆగస్టు 23న మృతి చెందగా, మృతదేహాన్ని ఆయన కూతురు అనురాధ, కుటుంబ సభ్యులు నిజామాబాద్ మెడికల్ కాలేజ్‌కు అప్పగించారు. పట్టణంలో గురువారం సుబ్బారావు సంస్మరణ కార్యక్రమం నిర్వహించగా భారతి పాల్గొని, మాట్లాడారు. అనురాధ కుటుంబ సభ్యులను అభినందించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాల గంగాధర్, సభ్యురాలు మంజుల వాణి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాట్రగడ్డ భారతి



మాక్లూర్‌లో పూజలు చేస్తున్న భక్తులు



హున్సాలో హోమంలో పాల్గొన్న గ్రామస్తులు

లంబోదరుడికి ఘనంగా పూజలు



పూజలు చేస్తున్న మాజీ ఎంపీ బీబీ పాటిల్



రుద్రూర్‌లో మోదకాలతో గణనాథుడి అలంకరణ

మాక్లూర్/బోధన్/రుద్రూర్/రెంజల్/బాల్కొండ/నందిపేట/బోధన్ : మాక్లూర్ మండలం ఆర్టీసీ కాలనీలో శక్తిమాన్ హనుమాన్ మందిరంలో ప్రతిష్ఠించిన బాల గణేశునికి గురువారం కాలనీవాసులు 65 రకాలు నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాలూర మండలం హున్సా గ్రామంలోని బసవేశ్వర గణేశ్ మండపంలో బోధన్ ఆర్య సమాజ్ ప్రతినిధులు సామూహిక హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. రుద్రూర్‌లోని శ్రీ సార్వజనిక్ గణేశ్ మండలి సిద్ధి వినాయకుని వద్ద కుంకుమార్చన, హోమం నిర్వహించారు. కొబ్బరి,బెల్లంతో తయారుచేసిన 10108 మోదకాలతో గణనాథున్ని అలంకరించారు. వినాయకుడుని జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మోస్రాలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో బీబీపాటిల్ పూజలు చేశారు.రెంజల్‌లోని శ్రీరాంమందిర్ వద్ద సామూహిక కుంకుమార్చనతో పాటు గరకతో గణపయ్యకు మహిళలు పూజలు చేశారు. బాల్కొండలోని శాంభవి పాఠశాలలో విద్యార్థులు వినాయకుడి ఆకారంలో కూర్చుని పూజలు నిర్వహించారు.నందిపేట మండలంలోని పలు గణేష్ మండపాల వద్ద అన్నదానం నిర్వహించారు. సాలూరలోని శివసాయి గణేశ్ మండపంలో వినాయకుడికి 56 రకాల నైవేద్యాన్ని సమర్పించారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ..

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ కోర్టులోగల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడి విగ్రహం వద్ద లడ్డూను వేలం పాట వేశారు. సీనియర్ న్యావాది బండారి నర్సయ్య రూ.22, 500 లకు లడ్డూను దక్కించుకున్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు జక్కుల శ్రీధర్, జెస్సు అనిల్,కోశాధికారి చైతన్య, న్యాయవాదులు పాల్గొన్నారు.

దండిగుట్ట లడ్డూ @ రూ.45 వేలు



లడ్డూను అందిస్తున్న గిరిజన పూజారి, పెద్దలు

రెంజల్(బోధన్): మండలంలోని దండిగుట్ట సేవాలాల్ మహారాజ్ ఆశ్రమంలో ఏర్పాటు చేసిన గణపతి లడ్డూకు నిర్వాహకులు గురువారం వేలం పాటు నిర్వహించారు. తండాకు చెందిన హరిలాల్ నాయక్ రూ. 45 వేలకు మొదటి లడ్డూను దక్కించుకున్నారు. మండలంలోనే అత్యధిక ధర దండిగుట్ట లడ్డుకు వరించింది. రెండవ లడ్డును అదే తండాకు చెందిన కేతావత్ రాంచందర్ రూ. 25 వేలకు దక్కించుకున్నారు. ఆలయ పూజారితో పాటు తండా పెద్దలు బజాబజంత్రీలతో వారి ఇంటి వద్దకు చేరుకుని లడ్డూను అందించారు.



సాలూరలోని శివసాయి గణేశ్ మండపంలో సమర్పించిన 56 రకాల నైవేద్యం



బాల్కొండలో వినాయకుడి ఆకారంలో శాంభవి పాఠశాల విద్యార్థులు

నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

బోధన్‌టౌన్/వర్ని : బోధన్‌లోని శక్కర్‌నగర్, రాకాసీపేట్, హనుమాన్ టేకిడీ కాలనీల్లో వినాయకుడి నిమజ్జన బావులను బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ వికాస్ మహతో కలిసి పరిశీంచారు. పట్టణంలోని శక్కర్‌నగర్, రాకాసీపేట్‌లో సాగే వినాయక శోభాయాత్రరూట్‌ను పరిశీలించారు. అనంతరం శక్కర్‌నగర్ కాలనీలోని వినాయక నిమజ్జన బావి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గల నిమజ్జన బావితోపాటు పట్టణ శివారులోని పసుపు వాగును పరిశీలించారు. పెద్ద వినాయకుల నిమజ్జానానికి క్రేన్‌లు ఏర్పాటు చేయాలని, బావుల వద్ద కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ జాదవ్ కృష్ణకు సూచించారు.



బోధన్‌లో వినాయక నిమజ్జన బావిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్

మోస్రా మండల కేంద్రంలోని గణేశ్ నిమజ్జనం చేసే చెరువును తహసీల్దార్ రాజశేఖర్ పరిశీలించారు.నిర్వాహకులు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

ఆదర్శంగా ప్రైవేట్ ఉపాధ్యాయుడు తులసికుమార్ పట్వారీ



ఆలూర్ పాఠశాలలో నోటుపుస్తకాలు అందిస్తున్న తులసిపట్వారి



భారత్‌సేవరత్న అవార్డును అందుకుంటున్న తులసిపట్వారి (ఫైల్)

ఆర్మూర్‌టౌన్ : ఆర్మూర్‌కు చెందిన తులసి కుమార్ పట్వారి నిస్వార్థంగా ప్రజలకు సేవచేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. తులసి కుమార్ పట్వారి ఓ ప్రయివేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. చదువుకుంటున్న సమయంలో ఎన్నో సేవ కార్యక్రమాలు చేయడం ప్రారంభించాడు. తన విద్య తర్వాత ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ సమాజ సేవ అందిస్తున్నాడు. పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత నోటుపుస్తకాలు, గ్రంథాలయాల ప్రోత్సాహం, వృద్ధులకు ఆహారం, హాస్పిటళ్లలో, పేద విద్యార్థులకు తోచిన సహాయం, పర్యవరణ పరిక్షణకు మొక్కలు నాటటం, రోగులకు ఫలదానం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

యువతకు మార్గదర్శకుడు

తులసి సేవలు చూసి ఎంతోమంది యువతలో చైతన్యం వచ్చింది. 'స్వార్థం లేని సేవే నిజమై న సేవ' అన్న ఆయన నమ్మకాన్ని అనుసరించి, మ రికొంతమంది యువత సామాజిక సేవలోకి వస్తున్నారు. ఇటీవలే ఖమ్మంలో పుడమి రత్న జాతీయ సేవ సంస్థ ఆధ్వర్యంలో భారత్‌సేవరత్న అవార్డును అందుకున్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీ, ఇలా ఎంతో మంది చేతుల మీదుగా ఎన్నో సత్కారాలు అందుకున్నాడు. చివరి వరకు తనవంతు సమాజ సేవ చేస్తానని తులసికుమార్ చెబుతున్నారు.

సంక్షిప్తం

కోటగిరిలో టీఎల్‌ఎం మేళా

రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలో గురువారం విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టీఎల్‌ఎం మేళాను మండల ఇన్ చార్జి ఎంఈవో లోల శంకర్ గురువారం ప్రారంభించారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రదర్శనలు ఏర్పాటు చేసి విద్యార్థులకు వివరించారు. జిల్లా పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు మోహన్‌రెడ్డి, కిషన్, మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

పీఎంకు బహిరంగ లేఖ

నవీపేట : రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీపీఎం మండల నాయకులు పీఎం నరేంద్ర మోదీకి గురువారం బహిరంగ లేఖ రాశారు. తహసీల్దార్ వెంకట రమణకు లేఖ ప్రతిని అందజేశారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి వర్తింపజేసి రూ. 600 కూలీ చెల్లించాలని కోరారు. సీపీఎం మండల నాయకులు దేవేందర్ సింగ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి

ఆర్మూర్‌టౌన్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆర్మూర్ లయన్స్ గ్రీన్ అధ్యక్షుడు ఆకుల రాజు అన్నారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ ఆధ్వర్యంలో పటణంలోని బాలికల పాఠశాల విద్యార్థినులకు వ్యక్తిత్వ వికాస బుక్స్ అందజేశారు. లయన్స్ గ్రీన్ సభ్యులు ఉన్నారు.

దెబ్బతిన్న పసుపు పంట పరిశీలన

బాల్కొండ: గోదావరి ప్రవాహనికి మెండోరా మండలం దూదిగాం, చాకీర్యాల్ గ్రామాల్లో దెబ్బతిన్న పసుపు పంటను ఉద్యావనశాఖ అధికారి రుద్ర వినాయక్ గురువారం పరిశీలించారు. రెండు, మూడు రోజులు పసుపు పంటపై భారీగా నీటి ప్రవాహం ఉండటంతో పసుపు పంట మోగి దెబ్బతిందన్నారు. రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎకరానికి 50 కిలోల వేప పిండిని చల్లుకుని తర్వాత రోజు లీటర్ నీటికి 2 గ్రాముల చొప్పున 19:19:19 చల్లుకోవాలన్నారు. ఆకులు పచ్చవర్ణంలోకి మారిన తరువాత క్రిమిసంహారక మందులను పిచికారి చేసుకోవాలన్నారు. ఏఈవోలు సాయి కృష్ణ, సునీల్, రైతులు తదితరులున్నారు.

కొనసాగిన పంట నష్టం సర్వే

బోధన్: వరదలకు దెబ్బతిన పంటల వివరాల సేకరణకు వ్యవసాయ శాఖ అధికారులు సర్వే ఉపక్రమించారు. గురువారం సాలూర మండలంలోని సాలూర,ఫత్తేపూర్, తగ్గేల్లి, ఖాజాపూర్, హున్సా, మందర్నా గ్రామాల్లో పర్యటించి ఏఈవోలు వివరాలను సేకరించి నమోదు చేసుకుంటున్నారు. సాలూరలో దెబ్బతిన్న పంటల పొలాలను ఏఈవో అపర్ణ, రైతులతో కలసి పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు.



పసుపు పంటను పరిశీలిస్తున్న అధికారి